
MRR 69 TV
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక





ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 129 | బుధవారం 2 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# చిరస్మరణీయుడు వైఎస్సార్

పదిహేడేళ్లు గడిచినా..
చెక్కుచెదరని
వైయస్ఆర్
వాడవాడలా ఘనంగా
వైయస్ఆర్ 17వ
వర్ధంతి



**(అంకుశం, తాడేపల్లి, సెప్టెంబర్ 2):**

దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహానేత వైయస్సార్ విగ్రహానికి పూలు సమర్పించిన పార్టీ నేతలు, ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైయస్సార్ దార్శనికత, మానవత్వం, సంక్షేమాబాటను గుర్తు చేసుకున్న పార్టీ నేతలు, నాయకులు. ఇంకా నాడు మహానేత వైయస్సార్ ఎంతో ముందుచూపుతో చేపట్టి, పనులు కొనసాగించి, నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల్లో ముఖ్యమైన గుండ్లకమ్మ, పులిచింతల, వెలిగొండ నుంచి తీసుకొచ్చిన జలాలతో ఆయన విగ్రహానికి అభిషేకం చేశారు. ఇంకా ఆయా ప్రాంతాల్లో పండిన వరితో మహానేత విగ్రహానికి ధాన్యాభిషేకం కూడా చేశారు. ప్రత్యేకంగా రక్తదాన శిబిరం నిర్వహణతో పాటు, పేదలకు వస్త్రదానం చేశారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన వైయస్సార్ అభిమానులకు అన్న ప్రసాద వితరణ చేశారు. పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, మురుగుడు హనుమంతరావు, రుహల్లా, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పార్టీ ఎస్టీ విభాగం (మైదాన ప్రాంతం) అధ్యక్షుడు సురేంద్ర, పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, ఎస్సీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కాకమాను రాజశేఖర్, పార్టీ ప్రధాన కార్యదర్శి (లీగల్ వ్యవహారాలు) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, పార్టీ విద్యార్థి - మిగతా 2లో





## మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారితోనే సమాజ ప్రగతి



### ఎంఎస్ఎంఈ సదస్సులో మంత్రి కొండపల్లి

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 2):**

మహిళలు అందరూ పారిశ్రామికవేత్తలుగా ఎదిగితేనే రాష్ట్రం, దేశంతో పాటు సమాజ ప్రగతిచక్రం మారుతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ –ఆర్కిటెక్చర్ భవనంలో ఎన్టీఆర్ జిల్లా - మిగతా 2లో

## అడ్వకేట్స్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్

### పోస్టర్‌ను విడుదల చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 2):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి న్యాయవాదుల షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్--2026కు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ది బెజవాడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో అక్టోబర్ 3, 4 తేదీల్లో నిర్వహించనున్న టోర్నమెంట్ వివరాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్ బాబు, బెజవాడ బార్ ప్రధాన కార్యదర్శి కిరణ్, స్పోర్ట్స్ సెక్రటరీ జి. రామ్ తేజ, ఆర్గనైజర్ రైసా తదితరులు పాల్గొన్నారు.



## గ్లోబల్ సమ్మిట్-2026 సమ్మిట్‌కు ఆహ్వానం



ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన..
రాజ్‌నాథ్‌సింగ్, రామ్మోహన్‌నాయుడితో భేటీ
ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 సమ్మిట్ కు రాజ్‌నాథ్ ను ఆహ్వానించిన రేవంత్
డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని విన్నపం

**హైదరాబాద్**

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో వరుసగా భేటీ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026'కు రాజ్ నాథ్ సింగ్ ను ముఖ్య అతిథిగా సీఎం ఆహ్వానించారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌లో భాగమైన డిఫెన్స్ ఎక్స్‌పోలో కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర వద్ద ప్రతిపాదించిన డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని కోరారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం పునరుద్ధరణ అంశాన్ని రాజ్‌నాథ్ దృష్టికి తీసుకెళుతూ.. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే 750 ఎకరాల భూసేకరణ పూర్తి చేశామని, అవసరమైతే మరో 750 - మిగతా 3లో

## పవర్ స్టార్ నిండు నూరేళ్లూ వర్ధిల్లాలి!

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన సీఎం

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 2):**



మిత్రులు, జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. పవర్ స్టార్ గా అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా ఉండే పవన్ కల్యాణ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లూ వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని సీఎం చంద్రబాబు బుధవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పంచాయతీ రాజ్ శాఖలో అనేక సంస్కరణలతో, అభివద్ధి కార్యక్రమాలతో పెనుమార్పులు తెస్తున్నారు. గిరిజన ప్రజల కష్టాలు తీర్చేలా రోడ్ల నిర్మాణం నుంచి పచ్చదనం పెంపు వరకు ఆయన తీసుకుంటున్న చర్యలు ఉత్తమ ఫలితాలను ఇస్తున్నాయి. మార్పును ఆవిష్కరిస్తున్నాయి. రాష్ట్ర పునర్నిర్మాణం విషయంలో ప్రజలకు కూటమి ఇచ్చిన మాటను నిజం చేసేలా అనునిత్యం పనిచేస్తున్న పవన్ కల్యాణ్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకునేలా ఆశీర్వదించాలని ఆ దేవదేవుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

## వాకతిప్పలో “మన ఊరు - మన జెండా” కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి నల్లమిల్లి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 02:** మండపేట నియోజకవర్గం కపిలేశ్వరం మండలం వాకతిప్పలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన “మన ఊరు - మన జెండా” కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించిన భారతీయ జనతా పార్టీ జెండా స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ చేసిన అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తమనంపూడి రామకృష్ణారెడ్డి, చిట్టిబాబు,కపిలేశ్వరం మండలం బిజెపి అధ్యక్షురాలు పద్మావతి, మాజీ సర్పంచ్ స్రవంతి, మండపేట నియోజకవర్గం బిజెపి కన్వీనర్ సాయిరామ్ ఉన్నారు.

## దాతల సహకారంతో స్కూల్లో ఉపాధ్యాయ టేబుల్స్ బహుకరణ



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 02:** బిక్కవోలు మండలం కాపవరం ఉన్నత పాఠశాలకు రూ. 15 వేల విలువ చేసే ఐదు ఉపాధ్యాయ టేబుల్లను దాతలు బహుకరించారు. బుధవారం కొట్టు వీర వెంకట సత్యనారాయణ మూర్తి (సత్తిబాబు), కొట్టు చక్రరావు, సత్యంశెట్టి మణికంఠ,చాపల వెంకన్న ఈ లేబుళ్లు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి గోపాలకృష్ణారావు మాట్లాడుతూ తరగతి గదిలో ఉపాధ్యాయులకు టేబుళ్లు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి దాతలు వెంటనే స్పందించి టేబుళ్లను తయారు చేయించి అందజేశారని తెలిపారు.పాఠశాల అభ్యున్నతికి వారి సహాయ సహకారాలు నిరంతరం ఉండాలని కోరారు.దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. వీర్రాఘవరెడ్డి,టి వి సత్యనారాయణరెడ్డి, వై.బి.ఎస్. ఆచార్యులు,ఎస్ రవికుమార్, సిహెచ్ కోమలి,కె రవి భాస్కర రెడ్డి,డి లోవకుమారి, సిహెచ్. చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి ....



**అంకుశం న్యూస్, అనంతపురం,సెప్టెంబర్ : 2** ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ 46వ డివిజన్ 5వ రోడ్డులో ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి , కూటమి పార్టీల నాయకులు ఇంటింటికి వెళ్లి రెండేళ్లలో చేపట్టిన కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రాష్ట్రంలో పిచ్చి తుగ్లక్ పాలనలో 10 లక్షల కోట్లు అప్పులు మిగిలాయి ఎమ్మెల్యే దగ్గుపాటి ఇలాంటి కష్ట సమయంలో కూడా ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం, సూపర్ సిక్స్ తో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం.రాష్ట్రానికి 25 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారు .హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పెంచిన నాయకుడు చంద్రబాబు నాయుడు అర్బన్ నియోజకవర్గంలో రూ.1296 కోట్లతో అభివృద్ధి చేశాం 200కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతులు కల్పించాం త్వరలోనే మరో 160 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాం రెండేళ్లలో 7.50కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ కింద లబ్ధిదారులకు సాయం చేశాం.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

# చిరస్మరణీయుడు వైఎస్సార్

-మొదటిపేజీ తరువాయి

విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, పార్టీ సీఈసీ సభ్యుడు మండపాటి శేషగిరిరావు, మంగళగిరి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు అంకంరెడ్డి నారాయణమూర్తితో పాటు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన పార్టీ నేతలు.. ఆంధ్రప్రదేశ్ ప్రగతి ప్రస్థానాన్ని ‘వైయస్సార్ పాలనకు ముందు.. వైయస్సార్ పాలన తర్వాత’ అని సగర్వంగా విభజించి చూసే పరిస్థితి అని గుర్తు చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ నాడు తీసుకొచ్చిన సంక్షేమ, అభివృద్ధి విప్లవం చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని వారు కొనియాడారు. కరవు నేలలను సస్యశ్యామలం చేసిన బృహత్తర జలయజ్ఞం, రైతన్నలకు ఎంతో అండగా నిల్చిన ఉచిత విద్యుత్, పేదవాడి ప్రాణానికి కొండంత అండగా నిలిచిన ఆరోగ్యశ్రీ, నిరుపేద బిడ్డల తలరాతలను మార్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి చరిత్రాత్మక పథకాలతో వైయస్సార్ కోట్లాది మంది గుండెల్లో చిరంజీవిగా కొలువు దీరారని ఉద్ఘాటించారు.

మహానేత వైయస్సార్ సంకల్ప బలంతో, ఆ తర్వాత వైయస్ జగన్ అంకితభావంతో నిర్మించిన సాగునీటి



ప్రాజెక్టులను నేడు చంద్రబాబు ‘క్రెడిట్ చోరీ’ చేస్తూ ప్రజలను భ్రమల్లో ముంచాలని చూస్తున్నారని వైయస్సార్‌సీపీ నేతలు ఆక్షేపించారు. పేదవాడి కన్నీరు తుడిచి, ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలను అందించిన ఆ మహనీయుడి ఆశయాలు సజీవంగా నిలబడాలన్నా, రాష్ట్రానికి నిజమైన స్వర్ణయుగం తిరిగి రావాలన్నా జగన్‌గారి నాయకత్వమే ఈ రాష్ట్రానికి చారిత్రక అవసరమని స్పష్టం చేశారు. అందుకు ఆయన్ను మళ్లీ సీఎం చేయడమే ఏకైక మార్గమని వారు తేల్చి చెప్పారు. మహామనీషి వైయస్సార్ మన నుంచి దూరమై 17 ఏళ్లయినా కోట్లాది మంది ప్రజలు ఆయనను తమ కుటుంబ సభ్యుడిలా గుండెల్లో పెట్టుకుని రోజూ తలుచుకుంటున్నారని వైయస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తన ఐదేళ్ల పాలనతోనే సమాజంలోని ప్రతి వర్గాన్ని, ప్రతి ఇంటినీ స్పృశించి శాశ్వత ముద్ర వేసిన ఏకైక నాయకుడు రాజశేఖర్‌రెడ్డి మాత్రమే. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలంతా ‘ఈరోజు వైయస్సార్ ఉంటే బాగుండేది’ అని నిత్యం ఆకాంక్షిస్తున్నారు. రైతుకు నీళ్లు అందిస్తే మిగిలినవన్నీ వాళ్లే చేసుకోగలరని బలంగా నమ్మి ఇరిగేషన్ ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా చేపట్టిన రైతు బాంధవుడు వైయస్సార్.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జలయజ్ఞం కింద ఒకేసారి 86 ప్రాజెక్టులు చేపట్టి కరవు నేలలను సైతం సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనదే. నేడు రెండు రాష్ట్రాల్లోని ప్రతి నీటి బొట్టు వెనుక వైయస్సార్ పేరు కాదనలేని చరిత్ర. పులిచింతల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పోలవరం ప్రాజెక్టు పనులను శరవేగంగా పరుగులు పెట్టించి సాకార దిశగా నడిపించింది రాజశేఖర్ రెడ్డి గారే. ఉచిత విద్యుత్ అసాధ్యమన్న నాటి కేంద్ర పెద్దలను ఒప్పించి, సొంత పెట్టుబడితో బోరింగ్ వేసే అన్నదాతల శ్రమకు ప్రభుత్వం అండగా నిలవాలని ఉచిత విద్యుత్ అందించిన దార్శనికుడు వైయస్సార్. రాష్ట్ర విభజన జరిగి ఇన్నేళ్లయినా తెలంగాణ పల్లెల్లో సైతం ‘మా రాజన్న’ అంటూ అక్కడి రైతులు ఆయనను ఇంట్లోని పెద్ద దిక్కులా ఆరాధిస్తున్నారాని పేర్కొనారు.

## 100 చోట్ల ఎన్నికల నిర్వహణకు సిద్ధం సన్నద్ధతను వ్యక్తం చేసిన పురపాలకశాఖ నగర పంచాయతీలు....

**అంకుశం న్యూస్, అమరావతి, సెప్టెంబర్ : 2** అమరావతి: పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. కోర్టు కేసుల పరిష్కారంపై ప్రధానంగా దృష్టి సారించింది. మొదట పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీలకు అక్టోబరులో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ లోగా తీసుకోవాల్సిన చర్యలపై సీఎం చంద్రబాబు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖల ఉన్నతాధికారులతో తాజాగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 100 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ఉన్నతాధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. మిగిలిన 23 చోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు. వాటిని పరిష్కరించి 123 చోట్లా ఎన్నికలు వెళ్లేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వాలంటే ప్రభుత్వం తరపున పూర్తి సన్నద్ధతను వ్యక్తం చేయాలి. ఇందుకోసం సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు, న్యాయ నిపుణులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. తాజా సమావేశంలో ఎన్నికలకు వెళుతున్న విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. ఇందులో జాప్యానికి ఆస్కారం లేదని వివరించారు. సీఎం ఆదేశాలతో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ కూడా సన్నద్ధమవు తోంది. 10 నుంచి 15 రోజుల్లో 100 చోట్ల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. కోర్టు కేసుల పరిష్కారం తరువాత మిగతా వాటిపై ముందుకెళ్లాలని యోచిస్తున్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారితోనే సమాజ ప్రగతి

-మొదటిపేజీ తరువాయి

యంత్రాంగం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ఏపీ ఎంఎస్ఎంఈ డీసీ, ఇండియా ఎస్ఎంఈ ఫోరమ్ భాగస్వామ్యంతో జరిగిన ఎంఎస్ఎంఈ గ్రోత్ వర్క్ షాప్‌లో కొండపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త నినాదానికి అనుగుణంగా రాష్ట్రంలోని యువత, మహిళలు, డ్వాక్రా మహిళలు, నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఎంఎస్ఎంఈలతో దేశ జీడీపీలో 30 % ఆదాయంతో పాటు 50 %కు పైగా ఉద్యోగాల కల్పన జరుగుతోందన్నారు. నియోజకవర్గస్థాయిలో కూడా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతోనే ప్రతి నియోజకవర్గంలోనూ ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేస్తున్నామని.. ఇప్పటికే 19 పార్కులు ప్రారంభించగా.. మరో 138 పార్కులు పురోగతిలో ఉన్నాయని.. వీటిద్వారా 2876 పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేసి రు. 8 వేల కోట్ల పెట్టుబడితో 1.03 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామని కొండపల్లి పేర్కొన్నారు. ఇక కొత్త ఇండస్ట్రీల ఏర్పాటు కోసం సీఎంఈపీ పథకంలో రు. 300 కోట్లు కేటాయిస్తున్నట్టు మంత్రి చెప్పారు. డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలు అందజేస్తోందని.. వారు తీసుకునే డ్వాక్రా లోన్లపై ప్రతి యేడాది రు. 33, 500 వరకు ప్రాసెసింగ్ చార్జీలు ముఖ్యమంత్రి గారు రద్దు చేయించారని.. గ్రామీణ బ్యాంకుల వడ్డీని 13 % నుంచి 12 శాతంకు తగ్గించినట్టు తెలిపారు. మరో అతిథి విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఒక మహిళ ఒక పారిశ్రామిక వేత్త అన్న ముఖ్యమంత్రి నినాదాన్ని నిజం చేయాలంటే మహిళలు అందరూ సబ్సిడీల గురించి ఆలోచించకుండా... ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడిని సద్వినియోగించుకుని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదిగి.. మరి కొంతమందికి ఉపాధి కల్పించాలన్నారు. అప్పుడే దేశ రాష్ట్ర, దేశ జీడీపీ పెరుగడంతో పాటు ఆర్థికాభివద్ధి జరుగుతుందన్నారు. యువకుడు అయిన మంత్రి కొండపల్లి ఎంఎస్ఎంఈల అభివద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్నారంటూ ప్రశంసించారు. విజయవాడ తర్వాత కష్ణా, కాకినాడ, పల్నాడు, గుంటూరు జిల్లాల్లో దశలవారీగా ఈ వర్క్‌షాప్‌లను ఏర్పాటు చేసి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పూర్తి సహకారాన్ని అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఎంఈ సీఈఓ విశ్వమనోహరన్, ఎంఎస్ఎంఈ ఈడీ సుధాకర్ జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం రైతుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహానేత డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గువ్వల శ్రీకాంత్ రెడ్డి మాజీ మంత్రి...





**అంకుశం న్యూస్,శింగణమల, సెప్టెంబర్ : 2** వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా శింగణమల మండల కేంద్రంలోని మాజీ మంత్రి శింగణమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ తో కలసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించాము. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులు వంటి పథకాలతో పేదలు, రైతులు, విద్యార్థుల జీవితాల్లో వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని అన్నారు. అధికారం కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసం పనిచేసిన వైఎస్సార్ చేసిన మేలు తరతరాలు గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. వైఎస్సార్ భౌతికంగా దూరమైనా ప్రజల గుండెల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని, ఆయన చూపిన మార్గం, చేసిన సేవలు ఎప్పటికీ నిలిచిపోతాయని వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గువ్వల శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

## నాపై కాదు.. ముందు రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోండి

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ మంత్రి కొండా సురేఖ... సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె... తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పార్టీ పెద్దలను డిమాండ్ చేశారు.

తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేస్తూ చర్యలు తీసుకోవాలనుకోవడం సరికాదని సురేఖ స్పష్టం చేశారు. మహిళలు స్వతంత్రంగా జీవించాలని రాహుల్ గాంధీ ఎప్పుడూ చెబుతుంటారని అన్నారు. తన కుమార్తెను తీవ్రంగా రెచ్చగొట్టడం వల్లే ఆమె ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని చెప్పారు. పార్టీలో బీసీలకు ఒక న్యాయం... రెడ్డి సామాజిక వర్గాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు ఎంతోమంది అనుచిత వ్యాఖ్యలు చేసినా చర్యలు తీసుకోలేదని, కేవలం బీసీలనే టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.

పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్‌రెడ్డి సొంతంగా చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం? అని సురేఖ ప్రశ్నించారు. రాష్ట్ర కేబినెట్‌లోని పలువురు మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయని.. రేవంత్ పాలనపై మంత్రులు, సీనియర్ నేతల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు తనను రాజీనామా చేయమని అధిష్ఠానం కోరలేదని, జరిగిన పరిణామాలన్నింటినీ రాతపూర్వకంగా హైకమాండ్‌కు నివేదించినట్లు తెలిపారు.

## రామమందిర ట్రస్టులో కీలక మార్పులు..

ప్పలు చోటుచేసుకున్నాయి. బుధవారం నిర్వహించిన సమావేశంలో ట్రస్టుకు ముగ్గురు కొత్త సభ్యులను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా, ఆలయ నిర్వహణ కోసం తొలిసారిగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) నియామకాన్ని కూడా త్వరలోనే పూర్తి చేయనున్నారు. నూతనంగా నియమితులైన సభ్యుల్లో ఢిల్లీకి చెందిన మహేశ్ భగచంద్కా, అయోధ్యకు చెందిన మదన్ మోహన్ పాండే, షికోహాబాద్ వాసి నిర్మలా యాదవ్ ఉన్నారు. వీరిలో మహేశ్ భగచంద్కా, దివంగత విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) అగ్రనేత అశోక్ సింఘాల్‌కు సమీప బంధువు కావడం గమనార్హం. ట్రస్టు మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, సభ్యుడు అనిల్ మిశ్రా రాజీనామా చేయడం, మరో సభ్యుడు విమలేంద్ర మోహన్ మిశ్రా కన్నుమూయడంతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ఏడాది ఆరంభంలో ఆలయ విరాళాల నిర్వహణలో అవకతవకలు జరిగాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, పరిపాలనలో పారదర్శకత పెంచేందుకు ట్రస్టు పునర్వ్యవస్థీకరణకు పూనుకుంది. ఇందులో భాగంగానే ఈ తాజా నియామకాలు జరిగాయి. ఆలయ దైనందిన కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలను మరింత వృత్తిపరంగా నిర్వహించేందుకు తొలిసారిగా సీఈఓ పదవిని అందుబాటులోకి తెచ్చారు. ఈ పోస్టుకు సుమారు 5,500కు పైగా దరఖాస్తులు రాగా, త్రిసభ్య ఎంపిక కమిటీ ముగ్గురి పేర్లను ట్రస్టుకు సిఫార్సు చేసింది. వీరిలో ఒకరిని సీఈఓగా ఎంపిక చేసే ప్రక్రియ ప్రస్తుతం తుది దశలో ఉంది. బహుశా సెప్టెంబరు 3వ తేదీన సీఈఓ పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## ఉత్తరాంధ్రను ముద్దాడిన గోదారమ్మ..

-మొదటిపేజీ తరువాయి

తదితరులు హాజరయ్యారు. పోలవరం జలాల ప్రయాణం ఒక అద్భుతమైన ఇంజనీరింగ్ విన్యాసం. తూర్పు కనుమలను తొలిచి, ఏలేరు, పంపా, తాండవ, వరాహ, శారద వంటి నదులను దాటుకుంటూ ఈ కాలువను నిర్మించారు. కొన్ని చోట్ల నదుల ప్రవాహానికి ఎగువన అక్విడెక్టులు నిర్మించగా, ఏలేరు నది గర్భం కింద నుంచి సైఫన్ ద్వారా నీటిని తరలించడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. ఈ కాలువను ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో అనుసంధానం చేయడం ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరాయి. ఈ ప్రాజెక్టుతో తొలి దశలో అనకాపల్లి, విశాఖ, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల్లోని 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందనుంది. భవిష్యత్తులో ఉత్తరాంధ్ర వ్యాప్తంగా 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.

## ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బీజేపీ కీలక బాధ్యతలు

‘వికసిత్ భారత్--2047’ సంకల్పాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా ‘ఆశీర్వాద్ కా దియా’, ‘నమో సేవా గాథ’, ‘ఆంగన్ కా ఉత్సవ్’, ‘కహానీ బద్లావ్ కి’, ‘సేవా జ్యోతి యాత్ర’ వంటి వినూత్న ప్రజా భాగస్వామ్య సేవలను ప్రజల ముందుకు తీసుకురానున్నారు. దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాల సమన్వయం, అమలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి సత్యకుమార్ దగ్గరుండి చూడనున్నారు. ఈ పర్యటనలో భాగంగా తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరగనున్న రాష్ట్రవ్యాప్త వర్క్ షాప్ కు మంత్రి సత్యకుమార్ హాజరవుతున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సేవా సంకల్ప్ అభియాన్‌ను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ, వ్యూహాలపై ఆయన అక్కడ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు.

# అటెండ్ కి ప్రేమతో కూడిన ఘనంగా వీడ్కోలు పలికిన సహసిబ్బంది

## చేసిన వృత్తికి న్యాయంచేసి గుండెలనిండా ఆత్మీయతతో పదవీవిరమణ

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్:** మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటెండర్ గా సేవలందించి పదవీ విరమణ చేసిన అగ్రహారపు రమణకు కళాశాల ప్రిన్సిపల్ సహా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది గుండెలనిండా ఆత్మీయతతో ఘనంగా వీడ్కోలు పలికారు. అనపర్తి జిబిఆర్ డిగ్రీ కళాశాలలో అటెండర్ గా తన ఉద్యోగం ప్రారంభించి 38 ఏళ్ళు పనిచేసి, మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐదేళ్లుగా సేవలందించి పదవీ విరమణ చేసిన అగ్రహారపు రమణ సేవలను ఉభయ కళాశాలల పూర్వపు, ప్రస్తుత ప్రిన్సిపల్స్, లెక్చరర్లు కొనియాడారు. మండపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి కె వి శ్రీనివాస్ మాట్లాడుతూ కల్మషం లేని జీవితాన్ని పొందగలిగిన రమణ అత్యంత అదృష్టవంతులని, నిత్యసంతోషిగా నిరంతరం కష్టించి పనిచేసే ఆయన తత్వం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుందన్నారు. ఒక్క రోజైనా అలా ఉండాలని భావించినప్పటికీ అది సాధ్యం కాలేదని అది రమణ కే సాధ్యమని పేర్కొనడం సభికులను ఆశ్చర్యపరిచింది. పదవీ విరమణ సందర్భాన్ని పురస్కరించుకుని అనపర్తి జిబిఆర్ విద్యాసంస్థల తరపున ముందుగా సత్కార సభ నిర్వహించారు.ఈ సందర్భంగా రమణ తొలినాళ్లలో జిబిఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు గొలుగూరి బాపిరాజుకు అత్యంత విశ్వసనీయ సేవలు అందించారని,ఆయన అనంతరం విద్యాసంస్థకు సైతం చిత్తశుద్ధితో సేవలో అందించి అందరి మన్ననలు అందుకున్నారని ముఖ్య అతిధులు కొనియాడారు. కరస్పాండెంట్ నుండి తన సహచర అటెండర్ వరకు అందరికీ ఒకే విధంగా సమాధానం చెప్పే విధానం రమణకు మాత్రమే చెల్లిందన్నారు.అందరూ



బాగుండాలి అందులో నేనుండాలి అని కోరుకునే రమణ ఏ రోజు ఎదుటివారి పట్ల దురుసుగా ఎదుటివారిని కించపరిచిన ఉదంతాలు తమ సర్వీసులో లేవని వక్తలు పేర్కొన్నారు.మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీనియర్ అధ్యాపకులు డా కిరణ్, డా. నెహ్రూ నాయక్ డా కె ఎస్ ఆర్, డా. ఎం మధు కుమార్ లతో.బాటు మండపేట డిగ్రీ కళాశాల సిబ్బంది అగ్రహారపు రమణ దంపతులను ఘనంగా సత్కరించారు.అనపర్తి జిబిఆర్ విద్యాసంస్థల ప్రతినిధులు, ఆత్మీయులు, బంధువులు రమణ దంపతులను దుస్సాలువాలు, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో జిబిఆర్ విద్యాసంస్థల ప్రతినిధులు గొలుగూరి జగన్నాథరెడ్డి, ఎస్ వి వి ఎస్ ఎన్ రెడ్డి, కె. హరినాథరెడ్డి, రామారెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ పెద్దబ్బాయిరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.ఆర్.ఎల్ స్వామి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

### వైయస్ఆర్ ఆశయాలను కొనసాగిస్తాం - ఇమామ్



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 2** అనంతపురం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర రెడ్డి కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని నాయకుడని, తన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేదవాడి గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, పావలా వడ్డీ వంటి అనేక విప్లవాత్మక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వైఎస్సార్ ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తుచేశారు. వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజీ బషీర్ అహ్మద్, నరసింహా రెడ్డి, ఆంజనేయులు, సాదిక్, దాదు, చైతన్య, చరణ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే పనులను అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలి

**- : జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్..**



**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 02 :** – రీసర్వే పనులను అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం బెలుగుప్ప మండల కేంద్రంలో రీసర్వే పనులను జాయింట్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేకు సంబంధించి 6వ విడత పనులను అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలని, రీసర్వే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బెలుగుప్ప తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మ్యుటేషన్లు, పిజిఆర్ఎస్ దరఖాస్తులు మరియు దస్త్రాల పరిష్కారాన్ని పరిశీలించారు. ?ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, తహసీల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ గురు బ్రహ్మ, విఆర్ఓలు మరియు విలేజ్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### ఉరవకొండ వీధుల్లో బారి ఎత్తున జనసేన బైకు ర్యాలీ

### నియోజకవర్గం ఇంచార్జి గౌతమ్ కుమార్



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 2 :** జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఉరవకొండ మండల కేంద్రంలో భారీ ఎత్తున నియోజకవర్గ ఇన్చార్జి గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటగా తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో జనసేన సభ నిర్వహించారు. పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నాయకులు కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఉరవకొండ నియోజకవర్గంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. తాసిల్దార్ కార్యాలయం నుంచి పోలిస్టేషన్,బస్టాండ్, బైపాస్ రోడ్ మీదుగా కనేకల్ క్రాస్ అయ్యప్ప స్వామి గుడి పాత ఊర్ టవర్ క్లాక్ కవిత హోటల్ సర్కిల్ వరకు దాదాపు 100 బైకులతో పైగా ర్యాలీ నిర్వహించారు. ఇన్చార్జి గౌతమ్ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రసంగం వినిపంచిన తర్వాత ,ఉరవకొండ నియోజకవర్గం వ్యాప్తంగా బైకు ర్యాలీ కార్యక్రమాన్ని బారి ఎత్తున విజయవంతం చేసిన జనసేన కార్యకర్తలకు నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న స్థానిక ఎన్నికలకు జనసేన నాయకులు కార్యకర్తలు, సిద్ధమవ్వాలని జనసేన సత్తా నిరూపించాలని జనసేన సైనికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్ర శేఖర్, వజ్రకరూరు అధ్యక్షుడు కేశవ్, విడపనకల్ అధ్యక్షుడు గోపాల్, బెలుగుప్ప అధ్యక్షుడు సుధీర్, మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ నాగరాజు ,మండల నాయకులు మధు, మణి కుమార్, అనిల్,శివ, రాము, సాయి,ధనుంజయ, నీలకంఠ,రమణ,రవి నాయక్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.జనసేన మండల కమిటీ సభ్యులు. ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు వీర మహిళలు, యువత మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉరవకొండ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా మీనుగ ఎర్రిస్వామి ఎన్నిక



**అంకుశం న్యూస్ ?ఉరవకొండ సెప్టెంబర్ 02 :** ఉరవకొండలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో ఉరవకొండ మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెద్ద ముస్టూరు గ్రామానికి చెందిన మీనుగ ఎర్రిస్వామి నూతన మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు హరిగోపాల్,నియోజకవర్గ కన్వీనర్ బలరామ్ మాదిగ, ఇంచార్జ్ గణేష్ మాదిగ, సీనియర్ నాయకులు ఎర్రిస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఎస్సీ వర్గీకరణ సాధనతో పాటు సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ఎర్రిస్వామి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు ఎర్రిస్వామి కృతజ్ఞతలు తెలుపుతూ, మండలంలో ఎమ్మార్పీఎస్ లోపేతానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ ర్యకర్తలు పాల్గొన్నారు.

## విషద్రావకం తాగి వివాహిత ఆత్మహత్య

**రాప్తాడు, అంకుశం న్యూస్ సెప్టెంబర్ 2** మండల పరిధిలోని మరూరు గ్రామానికి చెందిన మునిమడుగు లక్ష్మి (37) అనే వివాహిత చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందింది. ?పోలీసులు తెలిపిన వివరాలు..మరూరు బీసీ కాలనీకి చెందిన ఎం. రాము భార్య లక్ష్మి గత మూడేళ్లుగా మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ అనంతపురంలోని ప్రశాంతి మైండ్ కేర్



ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. గత నెల 30 తేదీ ఉదయం ఆమె భర్త గొర్రెలు మేపడానికి ఊరి బయట ఉన్న పొలానికి వెళ్లాడు. అదే రోజు ఉదయం 11 గంటలకు లక్ష్మి తన ఫోన్ నుంచి భర్తకు కాల్ చేసి, నాకు ఆరోగ్యం సరిగా లేదు.. నేను సూపర్ వ్యాస్మాల్ విషద్రావకం తీసుకున్నానని తెలిపింది. వెంటనే ఇంటికి చేరుకున్న భర్త, 108 అంబులెన్స్‌లో ఆమెను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున లక్ష్మి మృతి చెందింది. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన ఇళ్ల త్వరగా పూర్తి చేసుకోవాలి-హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 02:** అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకునే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహిం చాలని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి అధికారులను ఆదేశించారు. బుధవారం అనపర్తి మండలంలోని హౌసింగ్ లేఅవుట్ కాలనీల్లో పీఎంఏవై--1.0 పథకం కింద నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన ఇళ్ల లబ్ధిదారులను ఆమె కలిసి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం



చేసుకుని, అధికారుల సహకారంతో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో మండ రామకృష్ణారెడ్డి తో కలిసి అనపర్తి మండల హౌసింగ్ సిబ్బందితో మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల లబ్ధిదారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి, వారిని ప్రోత్సహిస్తూ నిర్మాణాలను పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అనపర్తి మండలంలో పీఎంఏవై--1.0 కింద 2,578 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 1,090 ఇళ్లు పూర్తయ్యాయని మరో 1,488 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని నిర్మాణాల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని హౌసింగ్ పిడి నాతి బుజ్జి సూచించారు.

## చెన్నేకొత్తపల్లి మండలంలో రీసర్వే పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌లి



**అంకుశం న్యూస్ పుట్టపర్తిసెప్టెంబర్,02:** శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ బుధవారం చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల గ్రామంలో ఫేజ్--ఎ రీసర్వేలో భాగంగా జరుగుతున్న గ్రౌండ్ ట్రూతింగ్, వ-ఖ్జ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నంబర్ 156/3 వద్ద గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్, రైతులతో నేరుగా మాట్లాడారు. సర్వేకు ముందుగా సమాచారం ఇస్తున్నదీ లేనిదీ, వ-ఖ్జ రైతుల సమక్షంలోనే సక్రమంగా నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ విస్తీర్ణ వివరాలను పరిశీలించి, రీసర్వేకు ముందు-తర్వాత 16.40 ఎకరాల వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఈ ఞూ= ప్రక్రియను నవంబర్ 15లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో న్యామద్దల గ్రామ వెక్టరైజేషన్ పనులను పరిశీలించిన ఆయన, ఫేజ్--×× మేడాపురం గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా సెప్టెంబర్ 17లోగా జీశీఱత్ ఞావీంను తగ్గించాలని సూచించారు. అలాగే ఫేజ్--×ఎ కనుముక్కల గ్రామంలో జీశీఱత్ ఞావీంను 2% మేర తగ్గించేందుకు ఞా, ఎ=ాలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. రీసర్వే పనులన్నీ నిర్ణీత గడువులోగా, నాణ్యతతో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రామ్ భూపాల్ రెడ్డి,చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ సురేష్ కుమార్,డిఐఓఎస్ శ్రీనివాసులు, మండల సర్వేయర్ పాల్గొన్నారు.

## 4వ రోడ్డు శాంతినగర్ సర్కిల్‌లో వినాయక మండపానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అంకుశం న్యూస్,అనంతపురం,సెప్టెంబర్:2:** అనంతపురం నగరంలోని నాలుగవ రోడ్డు శాంతినగర్ సర్కిల్ వద్ద వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేయనున్న వినాయక మండపానికి అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ భూమి పూజ నిర్వహించారు.ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి,వడ్డెర కుల సంఘాల నాయకులు,బోర్ వెల్ అషోసియేషన్ సభ్యులు,స్థానికులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా బోర్ వెల్ అసోసియేషన్ సభ్యులు,వడ్డెర సోదరులందరూ ఐకమత్యంతో వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తూ వస్తుండటం ఎంతో ఆనందదాయకమని అన్నారు.భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలు ప్రజల్లో ఆధ్యాత్మికతతో పాటు ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.వినాయక చవితి ఉత్సవాలను ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్న వడ్డెర కుల సంఘాల నాయకులు,యువతను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు.ఈ కార్యక్రమంలో బోర్ వెల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు దలవాయి వెంకటనారాయణ,అధ్యక్షుడు కదిరప్ప, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ విగ్రహానికి ఘన నివాళి

## అమరాపురం మండలంలో మహానేత 17వ వర్ధంతి కార్యక్రమం





**అంకుశం న్యూస్ మడకశిర సెప్టెంబర్.02** అమరాపురం: దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని అమరాపురం మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ గ్రేటర్ రాయలసీమ కోఆర్డినేటర్ హలుకూరు కాంతారాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరాపురం వైఎస్సార్ సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హలుకూరు కాంతారాజు మాట్లాడుతూ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, రైతు సంక్షేమం తదితర పథకాలతో ప్రజల జీవితాల్లో మహానేత చెరగని ముద్ర వేశారని కొనియాడారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, ఎంపీపీ ఈరన్న, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి జై ప్రకాష్ గౌడ్, జిల్లా ఎస్సీ కార్యదర్శి నారాయణ, జిల్లా రైతు విభాగం కార్యదర్శి మంజునాథ్, కార్యదర్శి కృష్ణారెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ ఐటీ విభాగం శివకుమార్, చిత్తన్న, కె మల్లికార్జున, కె రంగస్వామి మండలంలోని అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, పంచాయతీల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల కార్యవర్గ సభ్యులు, బీఎల్ఏలు, సీనియర్ నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నారాయణ ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు బి డీ నరసింహమూర్తి, పేలుబండ బసవరాజు తదితర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ అభిమానులు, పార్టీ శ్రేణులు మహానేత వైఎస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

# కనగానపల్లి మండలంలో రూ.3.40కోట్లతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజలో ఎమ్మెల్యే పరిటాల సునీత





**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్ : 2** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్లకు పడ్డ గుంతలు కూడా పూడ్చలేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. కనగానపల్లి మండల పరిధిలో ఆమె రూ.3.40కోట్లతో నూతన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ధర్మవరం – కళ్యాణ దుర్గం రోడ్డు నుంచి వయా యలక్కుంట్ల మీదుగా భద్రాపురం గ్రామం వరకు 8కిలోమీటర్ల మేర ఈ రోడ్డు నిర్మించనున్నారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఈ రోడ్డు యలక్కుంట్ల, నెమలివరం, బద్దలాపురం గ్రామాల ప్రజలకు చాలా సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు రైతులకు మండల కేంద్రంలోని కార్యాలయాలకు అనేక పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఇక గుంతల వలన ఇబ్బంది పడే పరిస్థితి ఉండదన్నారు. గతంలో ఇక్కడ ఉన్న తారు రోడ్డు గుంతలు పడి ప్రజలు చాలా ఇబ్బంది పడేవారని. గత ఐదేళ్ల వైసిపి పాలనలో కనీసం ప్యాచ్ వర్క్ కూడా చేయలేదన్నారు. దీంతో రోడ్డు మరింత దెబ్బతినిందన్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సునీత చొరవ తీసుకుని ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు తీసుకొచ్చారు. కనగానపల్లి మండలంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణాల విషయంలో కనగానపల్లికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు.

## ఓటర్ల జాబితా క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువు సెప్టెంబర్ 10 వరకు పొడిగింపు

**తుది ఓటర్ల జాబితా ప్రచురణ అక్టోబర్ 9న**

**జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్**



**అంకుశం న్యూస్అనంతపురము, సెప్టెంబర్ 01:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమంలో భాగంగా క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల (జశ్రీఖఱఎం ఃరాఎియవవ్‌ఱశీఅం) స్వీకరణ గడువును 2026 సెప్టెంబర్ 10వ తేదీ వరకు పొడిగించినట్లు చీఫ్ ఎలెక్టోరల్ అధికారి, ఏపీ వారి ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే గతంలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీని 2026 అక్టోబర్ 3వ తేదీ నుంచి అక్టోబర్ 9వ తేదీకి రీ-షెడ్యూల్ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## అనాధ ఆశ్రమం లో అన్నదానం వస్త్ర దానం



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 2** ధర్మవరం పట్టణంకు చెందిన గెలివి వెంకట నారాయణ రెడ్డి బుధవారం శ్రీమతి గెలివి అనసూయ జ్ఞాపకార్థం ధర్మవరం సమీపంలో గొట్లూరు అనాధ ఆశ్రమం లో వృద్దులకు వస్త్ర దానం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో గెలివి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని అనసూయ కు ఘనంగా నివాళులు అర్పించారు

## అనంతలో అట్టహాసంగా జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు...





**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్ : 2** జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్ ఆధ్వర్యంలో నిర్వహణ. టి.సి.వరుణ్ భవాని రవికుమార్ వెంట కదిలిన సేన.. వేలాదిగా పాల్గొన్న యువత. స్థానిక ఆర్ట్స్ కళాశాల నుండి బైక్ ర్యాలీగా అనంతపురము వీధుల్లో కదం తొక్కిన జనసైనికులు. జై పవన్ కళ్యాణ్.. జై జై జనసేన.. నినాదాలతో మార్మోగిన జిల్లా కేంద్రం. అనంత కన్వెన్షన్ హాల్ లో అంబరాన్నంటిన సంబరాలు. అధ్యక్షతన వహించిన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు భారీ కేక్ కట్ చేసిన అనంతపురము ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ , రాష్ట్ర కార్యక్రమాల కమిటీ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ , రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత , జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య పలువురు నాయకులు. జనసేన జై కొట్టు లోగో ఆవిష్కరణతో జనసైనికుల్లో ఉప్పొంగిన ఉత్సాహం. మీడియా సమావేశంలో అధినేత పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలుపుతూ యువజన విభాగం ప్రాముఖ్యతను వెల్లడించిన టి.సి.వరుణ్ భారీగా తరలివచ్చిన జనసైనికులు, పార్టీ శ్రేణులు, వీరమహిళలు అభిమానులకు భోజన వసతి. అధినేత జన్మదిన వేడుకలను పండుగలా జరుపుకున్న శ్రేణులు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, నగర, జిల్లా కమిటీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నల్ల మాడలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**అంకుశం న్యూస్,నల్లమాడ, సెప్టెంబర్:2:** సత్యసాయి జిల్లా,పుట్టపర్తి నియోజకవర్గ నల్లమడ మండల కేంద్రంలో డిప్యూటీ సీఎం కొనిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,జనసేన మండల కన్వీనర్ మహేష్,డైరెక్టర్ నాగే నాయక్,పుట్ల రవీంద్ర,విష్ణువర్ధన్,చిన్న,సురేష్,బిజెపి హ ర్షవర్ధన్,రామ్ చరణ్,అశోక్ కుమార్,భానుచంద్, గోపి,నిషార్,గోవర్ధన్, కూటమి నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## విడపనకల్‌లో వైఎస్సార్ వర్ధంతి

**వైయస్ జగన్ నాయకత్వంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వ,యువనేత ప్రణయ్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ**



**అంకుశం న్యూస్ విడపనకల్ సెప్టెంబర్ 2 :** విడపనకల్ మండల కేంద్రంలో దివంగత నేత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతిని బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..బి వైఎస్సార్ ముఖ్యమంత్రిగా పేదలు,రైతులు,మహిళలు,బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్,ఆరోగ్యశ్రీ,జలయజ్ఞం వంటి గొప్ప పథకాలు సూర్యచంద్రులు ఉన్నంతకాలం నిరంతరం కొనసాగుతూ ఉంటాయని,వైయస్సార్ పేద ప్రజల గుండెల్లో ఎప్పటికీ బ్రతికే ఉంటాడని కొనియాడారు. ఆరోగ్యం,విద్య,వ్యవసాయం,సాగునీటి రంగాల్లో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వైఎస్సార్ ఆశయాలను తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తారని,ప్రజాసమస్యల పరిష్కారం కోసం వైయస్ జగన్ ఆధ్వర్యంలో,మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి,యువనేత వై.ప్రణయ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామని పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కరణం భీమరెడ్డి,జిల్లా కార్యదర్శి భరత్ రెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు కురుబ రమేష్,బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గిరిబాబు,ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు సుంకన్న,విడపనకల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎర్రిస్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఉమాశంకర్,ఎంపీటీసీ తిమ్మరాజు,డిష్ వెంకటేష్,శివానందరెడ్డి,రాజశేఖర్,రాజగోపాల్,జనార్ధన్ రెడ్డి,రామాంజనేయులు రెడ్డి,లతీఫ్, గోపాల్,బద్రి, శ్రీరాములు,పెద్దన్న,మల్లికార్జున,శేఖర్,ఓబులప్ప,చెన్నారెడ్డి,ప్రతాప్ రెడ్డి, రామన్న, ఉలిగన్న తో పాటు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్దే వైఎస్ ఆర్ ఆశయాలు-కేతిరెడ్డి






**అంకుశం బత్తలపల్లి సెప్టెంబర్ 2** దివంగత శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన బత్తలపల్లిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కోటి కాలనీలో ఏర్పాటు చేసిన మండల వైసిపి కార్యాలయాన్ని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. పేద ప్రజల ఆశయాల కోసశీ ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డిదే అన్నారు. విద్యా దీవెన, 108 సేవలు, వృద్ధాప్య పెన్షన్, ఆరోగ్యశ్రీ, పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జయరాం రెడ్డి, కోటి సురేష్, బ్యాళ్ల పెద్దయ్య నాయుడు, జి రాంభూపాల్ రెడ్డి, కప్పల పెద్దప్ప, గవ్వలరమేష్, కొంకా ప్రసాద్, వెంకటగారిపల్లి వెంకట రాముడు, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.